
"అదుగో వాడూ కోశాడు పువ్వుల్ని వాడినీ పట్టుకోండి!" అని అరిచాడు రంగారావు.

# పీడకల

'గంటి'



భయంతో, ఆవేశంతో వూగిపోతున్న అతను తప్పించుకోవటానికి ప్రయత్నిస్తున్నాడనుకుని ఎటెండరు, రంగారావు జబ్బని మరింత గట్టిగా పట్టుకున్నాడు. అంతదాకా నిర్ఘాంతపోయి చూస్తున్న సోమసుందరం హటాత్తుగా తనూ పట్టుబడవచ్చునని గ్రహించి పరిగెత్తుకుని వెళ్ళిపోయాడు. చివరికి ఆయాసం పట్టలేక ఒకచోట ఆగిపోయాడు. బెదురుతూ వెనక్కితిరిగి చూశాడు. ఎవరూ తనని తరుముతున్నట్లు కనిపించలేదు. తను పరిగెత్తుతున్నాడని పట్టించుకున్నవాళ్ళే ఆ వీధిలో ఎక్కువమంది లేరనిపించింది సోమసుందరానికి. రోడ్డుమీద వేరుశనక్కాయలు అమ్ముకుంటున్న ఒక ముసలతను మాత్రం తనవయిపు కొన్ని క్షణాలపాటు చూశాడు. ఆ తరువాత అతనూ తన వ్యాపారంలో మునిగిపోయాడు.

సోమసుందరానికి ఇంటి కెళ్ళబుద్ధికాలేదు. రంగారావు మాట విని ఎవరయినా తనకోసం యింటి దగ్గర కాచుకుని వుంటారేమో అని భయం వేసింది అతనికి కాని, తను మళ్ళీ ప్లేగ్రవుండుకి వెళ్ళటం వీలుకాదు. స్నేహితుల యిళ్ళకి వెడదామా అంటే ఎవరింటికి వెళ్ళాలో తోచలేదు. అసలు ఎందరు ఇప్పటికే తిరిగి వెడతారు? యింకా చాలామంది స్కూల్లోనే ఆడుకుంటూ వుంటారు. రంగారావు కోస్తున్నాడని తనూ పసుపుపచ్చటి పువ్వుని కోద్దామని చెయ్యి జాపాడు, అంతే. ఇంతలోనే ఎటెండరు రంగారావుని పట్టుకోవడం, వాడు అరవటం, తను భయపడి కొంతసేపు అలాగే నిల్చుని వుండిపోవటం, చివరికి పారిపోవటం యివన్నీ వరసగా జరిగిపోయాయి. తను పరిగెత్తడం ఎందరో చూశారు. తను పువ్వులు కొయ్యలేదంటే ఎవరు నమ్ముతారు? రేపు హెడ్మాస్టరు గదిలోకి రమ్మని కబురు తప్పదు. ఇంతకిముందు ఒకసారి చింతకాయలు కొట్టినందుకు ఒక అబ్బాయిని అలాగే పిలిచారు. అరచేతి మీద వాతలతో తిరిగివచ్చాడు ఆ అబ్బాయి. కష్టంమీద కన్నీళ్ళు ఆపుకుంటూ క్లాసు జరుగుతున్నంతసేపూ తల వంచుకుని వుండిపోయాడు. తనకీ 'కేనింగ్' భాయమా? భయం, ఏడుపూ ముంచుకువచ్చాయి సోమసుందరానికి

"ఏమిట్రా ఒక్కడివీ యిక్కడున్నావు, రా యింటికి పోదాము!" సోమసుందరం ఉలిక్కిపడి తనతో మాట్లాడిన మనిషి వయిపు చూశాడు. రవి తన మేనమామ కాలేజిలో చదువుతున్నాడు.

"రోడ్లవెంబడి తిరగొద్దు!" అంటూఉంటాడు ఎప్పుడూ. సోమసుందరం మాట్లాడకుండా అతనితో బాటే నడవటం మొదలుపెట్టాడు. "ఏరా! అలా చెమటలు కక్కుతున్నావు? అసలా ఏడుపు మొహం ఏమిటి?" అని రవి నవ్వుతూ అడిగాడు.

సోమసుందరానికి జరిగిందంతా చెప్పెయ్యాలనిపించింది కాని ఎందుకో సమాధానం ఇవ్వలేకపోయాడు. చొక్కాతో మొహం తుడుచుకుని చేతిలోని సంచీని అవతల చేతిలోకి మార్చాడు. రవి తన ప్రశ్నని ఇంకొకసారి వేసేలోపలే వాళ్ల పక్కనుంచి ఒక లారీ పెద్ద చప్పుడు చేసుకుంటూ వెళ్లిపోయింది. దాని హారన్ మోతకి ఇద్దరి చెవులూ చిల్లు పడినట్లయింది. రవికి లారీవాడిమీద కోపం వచ్చి వాడిని తిట్టడంలో మునిగిపోయాడు.

*   *   *

హాలు అంతా నిశ్శబ్దంగా ఉంది. హెడ్మాస్టరుగారు తన ముందుబల్లమీద మోచేతులు పెట్టి శూన్యంలోకి చూస్తూ కూర్చుని ఉన్నారు. ఆయన ముందు ఒక తెల్లటి పేము బెత్తం ఉంది. ఆయనతోబాటు వేదికమీద రంగారావు, సోమసుందరంల క్లాసుటీచరుగారుకూడా కూర్చుని ఉన్నారు. ఆయన ఏదో కాగితాన్ని ఏకాగ్రతతో చదువుతున్నారు. రంగారావు, సోమసుందరం వేదికకింద ఒక పక్కగా నుంచున్నారు. ఎటెండరు పంబంధం వాళ్ల వెనక చేతులు కట్టుకుని నుంచున్నాడు.

"రంగారావు!" అని పిలిచారు టీచరుగారు. వెంటనే సంబంధం రంగారావుని రెక్కపట్టుకుని వేదిక మీదకి తీసుకువెళ్లాడు.

"పువ్వులు కొయ్యకూడదని బోర్డు ఉన్నా కోశావు కాబట్టి నీకు డజన్ బెత్తందెబ్బలు వెయ్యాలి" అన్నారు టీచరుగారు. రంగారావు మాట్లాడకుండా ఏడుస్తూ నుంచున్నాడు.

"సోమసుందరం!" అని మళ్లీ పిలిచారు టీచరుగారు.

"నేను పువ్వులు కొయ్యలేదు!" అని అరిచాడు సోమసుందరం. ఈ అరుపుకి హెడ్మాస్టరుగారు ఉలిక్కిపడి అతనివయిపు తిరిగారు.

"సైలెన్స్!" అని గర్జించారు క్లాసు టీచరుగారు. కాని, సోమసుందరం అరుపుతో క్లాసులోని పిల్లలంతా ఒక్కసారి మాట్లాడటం మొదలుపెట్టారు. త్వరలోనే ఈలలు, అరుపులు కూడా మొదలయ్యాయి. "సైలెన్స్!" అని మళ్లీ ఉరుముతూ టీచరుగారు బెత్తంతో బల్లమీద కొట్టారు. పంబంధం సోమసుందరం భుజం మీదచెయ్యి వేశాడు సోమసుందరం దానిని విదిలించుకుని బయటికిపరిగెత్తుకుపోయాడు

"పట్టుకోండి! పట్టుకోండి సుందరాన్ని..." అన్న అరపులు వినిపిస్తున్నాయి. సోమసుందరం వాటిని పట్టించుకోకుండా ముందుకి పరిగెత్తుతూ వెళ్ళిపోయాడు.



ఇప్పుడు తను తమ స్కూలు ప్లేగ్రవుండులో వున్నాడు. అది కొంచెం పెద్ద

(గవుండుకిందే లెక్క. సోమసుందరానికి దాని అవతలవయిపు రోడ్డు కొన్ని మైళ్ల దూరంలో వున్నట్లనిపించింది. అయినా బిగబట్టుకుని దూరంగా కనిపించే గేటు వయిపు పరిగెత్తుతున్నాడు. తన వెనక కేకలు, ఏవో పిలుపులు లీలగా వినిపిస్తున్నాయి. ఒక్క క్షణం తల వెనక్కి తిప్పి చూడాలనిపించింది.కాని భయంవేసి ఆ పని చెయ్యలేకపోయాడు. హెడ్మాస్టరు, టీచరు వయస్సు మళ్ళినవాళ్ళు, తనతో సమానంగా పరిగెత్తలేరు. సంబంధం మాత్రం బాగా పరిగెత్త గలడు. తలుచుకుంటే తనని ఒక్క క్షణంలో పట్టుకో గలడు. తన వెనక వస్తున్నాడో లేడో తెలీదు. సోమసుందరానికి ఆయాసం ఎక్కువ అవుతోంది. కాళ్ళు నీరసించి పోతున్నాయి. గేటు ఇంకా దూరంగా ఉంది. దానిని ఎప్పటికి చేరుకోగలడు తను ? సంబంధం చెయ్యి తన భుజంమీద ఇంకా పడదేమిటి? ఇంకా ఎంతసేపు పరిగెత్తితే తను గేటు చేరుకుంటాడు ? సోమసుందరం అటు వయిపు నిరాశగా చూశాడు. అతని నిరాశ కాస్తా భయంగా మారింది. గేటు దగ్గిర ఎర్ర టోపీ ఒకటి కనిపించింది. అంత దూరంలోనూ అతనికి ఆ పోలీసు కానిస్టేబులు నల్లటి బూట్లు స్పష్టంగా కనిపించాయి. సోమసుందరం భయం ఎక్కువ అయింది. ఇక ఆపుకోలేక వెనక్కి తిరిగి చూశాడు. ఎందరో తనని తరుముతున్నారు. వాళ్లలో సంబంధం మాత్రం కనిపించలేదు. అందరూ పిల్లలే. చేతులు ఊపుతూ అరుస్తున్నారు. "పోలీస్! పట్టుకోండి! పువ్వులు కోసుకుని తప్పించుకుపోతున్నాడు వాడు!" అని. ఇంకెంతోసేపు ఉండదు, తను పట్టుబడిపోతాడు. తనని పోలీసుకి అప్పచెబుతారు... పోలీసు ఈల ఊదుతున్నాడు...



సోమసుందరానికి హటాత్తుగా మెలుకువ వచ్చింది. దూరంగా ఎక్కడో వెళ్లిపోతున్న లారీ హారన్ శబ్దం సన్నగిల్లిపోతూ వినిపించింది. ఈ పీడ కల రావటం ఇది మొదటిసారి కాదు. తను ఆ రోజు తన మామయ్య రవితో ఇంటికి వెళ్లిన రాత్రే వచ్చింది. మెలుకువ రాగానే కలే కదా అన్న తెరిపితో బాటు మరునాడు స్కూలులో జరగబోయేదానిని గురించి తలుచుకుని భయం కూడా వేసింది. కాని సోమసుందరానికి అనుకోకుండా స్కూలు బెడద తప్పింది. అప్పటిలో సమ్మెలు, బహిష్కరణలు ఉధృతంగా ఉన్నాయి. మరునాడు అతను స్కూలు దగ్గిరకి వెళ్లేటప్పటికీ పెద్ద గుంపులు, పోలీసులు, "వెళ్లిపో"మ్మన్న నినాదాలు పరిస్థితినే మార్చి వేశాయి...

* * *

"పేరు...?"

"వయస్సు ?"

"ప్రస్తుతం ఉద్యోగం ?"

ప్రశ్నలకి సమాధానాలు రాసుకుంటున్నాడు పోలీసు అధికారి. సోమసుందరం తనకి వీలయినంత నిదానంగా జవాబులు చెప్తున్నాడు. కాని కంగారులో గుండె దఢ దడ కొట్టుకుంటోంది. అంతదాకా తల వంచి రాసుకుంటున్న పోలీసు అధికారి తల ఎత్తి సోమసుందరం వంక చూశాడు. నల్లటి కళ్లజోడు అద్దం వెనుక అతని మొహంలో ఎటువంటి కవళికా తెలియటంలేదు. తను రాస్తున్న పుస్తకాన్ని తిప్పి సోమసుందరం దగ్గిరగా తోసి, "సంతకం పెట్టండి!" అన్నాడు.

"అసలు నేను చేసిన నేర మేమిటో చెప్పరా?" ఆదుర్దాతో సోమసుందరం గొంతుక కొంచెం కీచుగా మారిపోయింది.

పోలీసు అధికారి నవ్వాడు. అతని మీసంకింది నవ్వు తెల్లగా మెరిసింది. అలాగ నవ్వుతూనే అతను లేచి నుంచున్నాడు. సోమసుందరం భయంతో వెనక్కి వాలిపోయాడు. పోలీసు అధికారి బల్లమీద రెండుచేతులూ ఆన్చి సోమసుందరంమీదికి వంగాడు. ఇస్త్రీ చేసిన అతని ఖాకీచొక్కామీద చెమట మరకల తడి స్పష్టంగా కనిపిస్తోంది సోమసుందరానికి. అతను లేచి పారిపోదామనుకున్నాడు. కాని కాళ్ళు పని చెయ్యటంలేదు. వళ్లంతా ఒక్కసారి బరువెక్కిపోయింది. "నా నేరమేమిటో చెప్ప!" అని అరుద్దామనుకున్నాడు కాని మాట పెగలటంలేదు. తను ఇంకా వెనక్కి వంగితే కుర్చీతోబాటు వెనక్కి పడిపోతాడేమో — ఈ ఆలోచన రాగానే సోమసుంద

రానికి లీలగా ఏదో తోచింది. అదేమిటో స్పష్టంగా తనకే తెలియలేదు...

బయట ఎవరో కారు హారన్‌ని ఆపకుండా మోగిస్తున్నారు సోమసుందరానికి ఇంకా పూర్తిగా మెళుకువ రాకముందే తన కల చెదిరిపోయినట్లు తెలిసిపోయింది. కొంత ప్రయత్నంమీద కళ్లు తెరిచాడు. గది అంతా చీకటిగా ఉంది. తన వళ్లు చెమటతో తడిసిపోయి ఉంది. కొన్ని క్షణాలపాటు అలాగే ఉండిపోయి మెల్లిగా తలని ఒకవయిపుకి కొంచెం తిప్పి చూశాడు. కిటికీ బయట వెన్నెల తెల్లగా కనిపిస్తోంది ఆ వెన్నెలలోనుంచో ఎక్కడినుంచో కారు హారన్ మోత వినపడుతోంది. కారు హారన్ చెడిపోయి ఉండాలి. లేకపోతే అంతసేపు అలాగ కొట్టుకోదు అనుకున్నాడు సోమసుందరం.

కిటికీ దగ్గిరకి వెళ్లాలనుకుని లేచికూర్చున్నాడు. అదే క్షణం హారన్ మోతఆగిపోయింది. సోమసుందరం కదలటంతో మంచం శబ్దం చేసింది.

"ఏమిటి నిద్దర పట్టటంలేదా?" అన్నప్రశ్నకి గదిలో రెండో మంచం వయిపుకి తిరిగాడు. గాజుల చప్పుడు, తరువాత మసక చీకటిలో తెల్లగా కనిపించే కళ్లు. "మంచినీళ్లు కావాలా?"

"వద్దు! ఊరికేనే లేచాను" అంటూ సోమసుందరం. మంచం దిగి కిటికీ దగ్గిరికి వెళ్లాడు. వీధి దీపాలుకూడా వెలగటంలేదు చుట్టుపక్కల బిల్డింగుల కిటికీలన్నీ నీడలలో దాక్కుని ఉన్నాయి. రోడ్డుమీద ఆగి ఉన్న కొన్ని కారులు అస్పష్టంగా మెరుస్తున్నాయి. ఇందాకటి కారు ఏదోకాని నిశ్శబ్దంగా ఉంది.

గదిలోకి తిరిగి చూశాడు. ఇప్పటికి చీకటికి అలవాటుపడ్డ సోమసుందరానికి ఆమె మొహం బాగా కనిపించటంలేదు కాని కళ్ల మెరుపు మాత్రం తెలుస్తూనే ఉంది.

"అంతా కల..."అందామనుకున్నాడు. అనలేకపోయాడు.

* * *

జడ్జి తలమీద ఫాను వేగంగా, నిశ్శబ్దంగా తిరుగుతోంది. దాని గాలికి ఆయనజుట్టు కొద్దిగా, అప్పుడప్పుడు కదులుతోంది. ఆయన తన ముందు బల్లమీద ఉన్న కాగితంమీద ఏదో రాసుకుంటున్నాడు. ముక్కుమీది కళ్ళజోడు బాగా ముందుకి జారిపోయి ఉంది.

"ఇతన్ని నమ్మటానికి వీలులేదు ! సాక్ష్యం అంతా అతనికి విరుద్ధంగాఉంది! లేదని వాదిస్తాడు! తను నిర్దోషిని అంటాడు! అది సహజం! ఆ దొంగ మాటలని మనం పట్టించుకోకుండా తగిన శిక్ష విధించటమే..."

నల్ల గవును వేసుకుని చెప్పకుపోతున్న లాయరు మాటలు సోమసుందరం తలలోకే ఎక్కటంలేదు. అతని దృష్టి అంతా జడ్జిమీదనే ఉంది. జడ్జి ఏమనుకుంటున్నాడు? ఆ ఆరోపణలని నమ్ముతున్నాడా ? అవన్నీ అబద్ధాలని అతనికి తెలియదా? సోమసుందరాన్ని వేధిస్తున్న ఆందోళన ఒక్కసారి ఉప్పెనలాగ లేచిపోయింది. తను నుంచున్న బోను నుంచి దూకి పారిపోదామనుకున్నాడు. కాళ్లు కదలటంలేదు. తన చేతులు ఆన్చి నుంచున్న కొయ్య "గోడ"ని బలంగా నొక్కిపట్టుకున్నాడు. ఆ వత్తిడికి తన వేళ్లమీద చర్మం తెల్లబడింది. వాటివంక చూస్తున్న అతనికి జడ్జి దృష్టి తనమీద పడిందనిపించింది తలఎత్తి చూశాడు జడ్జి తల ఇంకా ఒంచే ఉంది కానీ, కళ్లజోడు మీద నుంచి సోమసుందరాన్ని పరిశీలిస్తున్నాడు.

"అబద్ధాలు చెప్పేవారంటే నాకు అసహ్యం" అన్నాడు జడ్జి హటాత్తుగా. ఈ మాటలు అతని నోటిలోనుంచి బయటపడటంతో లాయరు వాక్ప్రవాహం ఆగిపోయింది. అతనూ సోమసుందరం వయిపు తిరిగి అతన్ని తీక్షణంగా చూడటం మొదలుపెట్టాడు.

"రంగారావు ! ఎందుకిలా నామీద చెప్తావు ? నేనేం చెయ్యలేదన్న సంగతి నీకు తెలీదా ?" అని అరుద్దామనుకున్నాడు సోమసుందరం అరవలేకపోయాడు.

"అతని మవునమే చెప్తోంది, అతని నేరం, చూడండి !" లాయరు చెయ్యెత్తి సోమసుందరాన్ని చూపించాడు. అతని చేతిమీద సగం నల్లటి గవును మడత, నల్లటి సిల్కు కింద తెల్లగా కనిపించే అతని షర్టు చెయ్యి...




ఒక్కసారిగా ఎన్నో వాహనాల హారన్ల మోత, బ్రేకులు వెయ్యడం వలన టయరుల కీచు శబ్దాలు— సోమసుందరం ముందుకి పడిన కుదుపుకి మేలుకున్నాడు తను వెడుతున్న టాక్సీకి ముందు కారు సడన్‌గా బ్రేకు వేసినందుకు తన టాక్సీ డ్రయివరు తిట్టుకుంటున్నాడు. ఆ ముందు కారు, ఇంకొక కారు వాళ్లు ఇంకా కోపంగానే తమ హారన్‌లని వాయిస్తున్నారు.

ముందు ఎవరో "ఈ స్కూటర్ వాళ్ల మూలానే ఆక్సిడంట్లన్నీ..." అని అరుస్తున్నారు. సోమసుందరం టాక్సీ డ్రయివరు తల బయటపెట్టి తనూ ఏదో అరుస్తున్నాడు. బయట ఎండగా ఉండటంతో తనకి తెలియకుండానే నిద్ర పట్టింది టాక్సీ డ్రయివరు తలని లోపలికి తీసుకుని తనలో ఏదో అంటున్నాడు. సోమసుందరానికి అదేదీ తలకి ఎక్కటంలేదు.

* * *

"ఒకసారి నాతో రావాలి!" కిటికీలోనుంచి చూస్తున్న సోమసుందరం తనతో ఈ మాటలు అన్న వ్యక్తి వయిపు చూశాడు. అతను బాగా గంజి పట్టిన తెల్ల బుష్‌కోటూ, ఖాదీ లాగూ వేసుకుని ఉన్నాడు. బొద్దింక రంగు బూట్లు సున్నగా మెరుస్తున్నాయి. తల జుట్టు కొంచెం నెరిసి ఉంది. మనిషి నిటారుగా కాళ్లు దగ్గిరగా ఉంచి నుంచుని ఉన్నాడు. చేతులుకూడా ఒంటికి నేరుగా వేళ్లాడుతూ ఉన్నాయి.

సోమసుందరం మళ్లీ కిటికీలోనుంచి బయటికి చూశాడు. సన్నగా వాన పడుతోంది. తమ ఇంటి కాంపవుండ్‌వాల్ అవతల కొన్ని గుడిసెల పయిభాగాలు కనిపిస్తున్నాయి. ఊరికి బయటగా ఉండటంచేత అది కొంత నిర్మానుష్యంగానే ఉంది. గేటు దగ్గిర కాపలా నుంచున్న అతను అప్పుడే టోపీ పెట్టుకుని రెయిన్ కోటు తొడుక్కుంటున్నాడు.

"రండి సార్!"

సోమసుందరం మాట్లాడకుండా లేచి అతని వెంట వెళ్లాడు. హాలులో కూర్చుని ఉన్న రంగారావుని చూసి సోమసుందరం ఆశ్చర్యపోయాడు. రంగారావు వేసుకున్న తెల్లటి ఇస్త్రీ బట్టలమీద అక్కడక్కడ వాన చినుకులు పడినట్లున్నాయి. అవి పడినచోట్ల ఎంతో లేత ఊదా మరకలు కనిపిస్తున్నాయి. రంగారావు పక్కనే ఇంకొక అతను కూర్చుని ఉన్నాడు. చేతిలో కాగితాల కట్ట ఏదో ఉంది.

"రా సుందరం, కూర్చో!" రంగారావు తనకి ఇంకొక పక్కన ఖాళీగా ఉన్న చోటుని తడుతూ అన్నాడు.

"కాఫీ తెప్పించనా?" అని ఆప్యాయంగా అడిగాడు రంగారావు. సోమసుందరం అడ్డంగా తల ఆడించాడు.

"ఇతనేనండీ, సోమసుందరం ! చిన్నప్పుడు మా ఇద్దరినీ స్కూలు ఫ్యాను పట్టుకోబోతే తెలివిగా తను మాత్రం తప్పించుకున్నాడు! బలే గడుసు

### అద్దెకొచ్చిన అబ్బాయికి అంధురాలితో వివాహం

''లా'' చదువుతున్న ఆనంద్ తనమిత్రుడు కె. వి. చలం రెకమెండేషన్‌తో సూర్యకాంతం ఇంట్లోవున్న ఓ గదిని అద్దెకు తీసుకున్నాడు.సూర్యకాంతానికి రాధిక అనే గ్రుడ్డి మేనకోడలుంది. గ్రుడ్డిదనే దయకూడా లేకుండా, గొడ్డుచాకిరీ చేయిస్తుంది రాధికచే సూర్యకాంతం. మేనత్త పోరుకు అలవాటుపడ్డ రాధిక, అసహాయస్థితిలో వుంటుంది.

రాధిక పడుతున్న కష్టాలను కళ్లారా చూచిన ఆనంద్ ఆవిడపట్ల సానుభూతిని చూపిస్తూ వచ్చాడు సానుభూతి ప్రేమ అనే అనుభూతిగా మారి పెండ్లిదాకా వెళ్లింది. రాధిక గ్రుడ్డిదనే వూహ ఆనంద్‌కులేదు. రాలేదు కూడా. మనస్సుతో మనుషుల్ని చూచే రాధికంటే ఇష్టపడ్డాడు. ఆవిడ కష్టాలకొక ఆనకట్ట కట్టాలనుకున్నాడు. అందుకే తాళికట్టి, తనదానిగా చేసుకొన్నాడు. కొన్నాళ్లు ఆనందడోలల్లో తేలియాడారు దంపతులిద్దరూ. అమృతాన్ని చవిచూస్తున్న ఆ దంపతుల సంసారంలో అపశృతులు కలిపారు కొందరు స్వార్ధపరులు. కలిసిన మనస్సులకు కలవరాన్ని కల్గించారు ఆ దుర్మార్గులు. తత్ఫలితం ఏమిటి? ఎవరా స్వార్ధపరులు, దుర్మార్గులు? ఈ విషయం తెల్సుకోవాలంటే కిరణ్ ప్రొడక్షన్స్ వారి రంగులచిత్రం ''బ్రతుకే ఒక పండుగ'' చూడాల్సిందే.

పి. వి. రమణయ్య సమర్పణలో వై. కిష్టపర్, పి. హనుమంతరావులు నిర్మించిన ఈ చిత్రానికి కె. వి. మహదేవన్ సంగీతబాధ్యతలు పెద్ద ఎస్సెట్ అనే చెప్పాలి. సత్యానంద్ మాటలు, లక్ష్మణ్ గోరే ఛాయ, కె. గోపాలరావు కూర్పు, పి. వెంకటరావు కళను సమకూర్చిన ఈ చిత్రానికి పి. చంద్రశేఖర రెడ్డి దర్శకుడు

అల్లు రామలింగయ్య, చంద్రమోహన్, కె. వి. చలం, శ్రీధర్, సూర్యకాంతం, రమాప్రభ, నిర్మల, భవానీ, సత్యప్రియ, సుధ, లీలారమ, లక్ష్మీకుమార్ రెడ్డి, డా. సుబ్బారావ్, రవి, ఆచంటవెంకటరత్నం, జగ్గారావ్, నల్లం నరసింహారావు, జి. యస్. స్వామి, రాజు, నెల్లూరు సుబ్బారావ్, శ్రీరామ్, ప్రసాద్ ప్రధానపాత్రలను పోషించిన ఈ చిత్రం సెప్టెంబరులో విడుదలౌతుంది.

### పోలీస్ ఆఫీసరపై హత్యానేరం

పోలీస్ ఆఫీసర్‌గా వుద్యోగం చేస్తున్న హీరో కృష్ణ (చిత్రంలో రవి) తన తండ్రి పిలుపుపై

## * సినిమా విశేషాలు *

వూరెళ్తాడు. విషయ మేమిటో తెల్సుకున్నాడు.

తను సోదరిగా భావించిన రజినికి, తనకూ పెళ్లి నిశ్చయం చేస్తారు పెద్దలు.

అది అసంభవం అంటాడతను. తామిరువురే నచ్చచెప్పుకుందామని రవి, రజని వూరిబయట కల్సుకుంటారు. కానీ విధివశాత్తు బోటు ప్రయాణంలో మరణిస్తుంది రజని ఆ రోజు. కృష్ణ ఆవిడ్ని హత్య చేశాడనే నేరం అతనిపై ఆరోపింపబడుతుంది.

కానీ కృష్ణను ప్రేమించిన లాయర్ భారతి (చిత్రంలో ఇందిర) బెయిలుపై అతన్ని విడిపిస్తుంది. అనుకోని ప్రమాదాలకు గురి అయిన కృష్ణ, చివరకు తను నిర్దోషి అని నిరూపించుకుంటారా? భారతిని తన భార్యగా స్వీకరించడాన్కి అంగీకరిస్తారా? అనే సందేహాలకు సమాధానమే సీతారామాంజనేయ మూవీస్‌వారి ''మనస్సాక్షి'' చిత్రం.

అమరా రామ సుబ్బారావు నిర్మిస్తున్న ఈ చిత్రంలో జగ్గయ్య, కాంతారావు, షావుకారు జానకి, పుష్పకుమారి, అనిత, గిరిబాబు, నాగేష్, మిక్కిలినేని, త్యాగరాజు, నూతన నటి ఉమ ముఖ్య పాత్రల్లో కన్పిస్తారు. పి. సాంబశివరావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాఘవులు సంగీతాన్ని, గోపాలకృష్ణ కెమెరాను, వాసిరెడ్డి సీతాదేవి కథను, ఆదుర్తి నరసింహమూర్తి మాటలను, అంకిరెడ్డి కూర్పును నిర్వహిస్తున్నారు. భానూ పిక్చర్స్ ద్వారా విడుదలయ్యే ఈ చిత్రానికి కొలిశెట్టి శివప్రసాద్ సహనిర్మాత, కొలిశెట్టి సుబ్బారాయుడు నిర్వహణ.

### రాజాతో జయ నాటకం

కృష్ణంరాజు ఒక డాక్టర్. అతని మేనమామ కూతురు జయసుధ. కృష్ణంరాజును వలచింది ఆ వయ్యారి. కానీ అతనంత సులువుగా లొంగే ఘటం కాదు అందుకే ఓ నాటక మాడింది. తన తండ్రికి సుస్తీగా వుందని కబురంపింది. వెంటనే విమానంలా వాలాడు కృష్ణంరాజు. తీరా వచ్చిం తర్వాతగాని తెల్సుకోలేకపోయాడు సుస్తీ మేనమామకు కాదు, జయసుధకని. సుస్తీ ఎవరికైతేనేం తప్పుతుందా? బాధ ఎక్కడ అని అడిగాడు జయసుధను. ఇక్కడ అంటూ గుండె చూపించింది. ముందు కాస్త సంకోచించినా, డాక్టర్‌గా తన విధిని నిర్వర్తించాలిగా. అందుకే ఆవిడ చూపెట్టిన దగ్గరే స్టెతస్కోపు పెట్టి పరీక్ష చేయబూనాడు రాజా.

కానీ అంతలో ''అక్కడే – అక్కడే, అలా, అలా అంటుంటే ఎంత బాగుంది బావా'' అంటూ మత్తుగా, నృత్యం చేస్తూ పాడసాగింది జయసుధ. ఇంతలో కట్ అన్నారు దర్శకుడు లెనిన్‌బాబు. ఈ శృంగార సన్నివేశం రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్‌వారి ''అమ్మా–నాన్న'' చిత్రంలో కన్పిస్తుంది.

ప్రభ, రమాప్రభ, నిర్మల, బేబీరోహిణి, చంద్రమోహన్, రాజబాబు, ముక్కామల, సాక్షి రంగారావు ప్రధాన తారాగణమైన ఈ చిత్రానికి పినిసెట్టి మాటలను, చలపతిరావు స్వరాల్ని, వి. యస్. ఆర్. కృష్ణారావు కెమెరాను, నిర్వహిస్తున్నారు. నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి. లక్ష్మీ ఫిలింస్ విడుదల.



''గాజుల కిష్టయ్య''లో ఒక దృశ్యం

వాడు!'' రంగారావు మాటలకి అతని పక్కనే ఉన్న వ్యక్తి పెదవులతో మాత్రం నవ్వాడు. అతని కళ్ళు సోమసుందరాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉండిపోయాయి

''అంత తెలివి గలవాడివి ఇప్పుడెలా ఇంత పనిని జరగనిచ్చావు చెప్పు!''

''ఎంత పని?'' అందామనుకున్నాడు సోమసుందరం. గొంతుకలో ఏదో చిక్కుకున్నట్లయింది. అవ్యక్తంగా ఏదో శబ్దం మాత్రం బయటపడింది అతని నోట్లో నుంచి.

## పీడకల

''సరేలే, అదంతా ఎందుకుకాని ముందీ కాగితంమీద సంతకం పెట్టు! తొందరగా బయటపడచ్చు!...'' అంటూ రంగారావు తన పక్కమనిషి ఇచ్చిన ఒక కాగితాన్ని సోమసుందరానికి ఇచ్చాడు.

సోమసుందరం దాన్ని పయిపయిగా చదివాడు. చదివి శూన్యంగా ఎదురుగా గోడవంక చూశాడు. ఆ గోడమీద ఫ్రేము కట్టఉన్న పటం చాలా పాతది అయి ఉండాలి. ఆ మోహాన్ని తను ఎన్నిసార్లు, ఎన్ని చోట్ల, ఎన్ని పటాలలో చూశాడో లెక్కలేదు. చూడనివాళ్లు మనవాళ్లు ఎందరు ఉండగలరు, అనుకున్నాడు సోమసుందరం. అయినా ఈరోజు ఎందుకో అది కొత్తగా కనిపిస్తోంది.

''ఇదంతా ఒక పీడకల అనుకో సుందరం! ఆ స్టేట్‌మెంట్‌మీద నీ సంతకం పడేశావంటే అంతా సరిగ్గా పోతుంది– ఇదిగో పెన్ను...'' రంగారావు తన జేబులోని బంగారు మూతవున్న కలాన్ని తీసి సోమసుందరానికి ఇచ్చాడు.